<u>⁘ ధనుర్మాసోత్సవమ్ ⁘ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ⁘</u>

<u>⸬ రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 26.12.2021 ⸬</u>

<u>⸬ సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ⸬</u>

<u>⸬ గానం : డా॥ ఆముక్తమాల్యద సుషమ, కళాకారులు, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు, తి.తి.దే. ⸬</u>

**01.** పల్లవి : పసిదూడలట్టులే ప్రాయమెంతగనున్న ।
అసమాన గతి నొప్పు ఆలమందలకును ।
విసువకను క్షీరములు పిండుచు వీర్యమొప్పగ అరుల దునుముచు ।
కసటొకింతయులేని గొల్లల పసిడి తీవై అలరు తల్లీ ॥
॥ పసిదూడలట్టులే ॥

**02.** చరణం : సర్ప ముఖముబోలు జఘన మొప్పెడు తల్లీ ।
హెచ్చైన మృదులాంగములతో మెరసెడి తల్లీ ।
పొల్పమరు మయూరపింఛము పోలు సుందరమైన కురులతో ।
ఒప్పుగ చెలువలరి కృష్ణుని మెప్పునందిన చెలియ లెమ్మా ॥
॥ పసిదూడలట్టులే ॥

**03.** చరణం : మనకు బందుగులైన మగువలందరు వచ్చి ।
ఘననీల దేహుని మననము సేయుచు ।
వనిత నీ తలవాకిటను నిలచినను లేచినయట్టులైనను ।
కనపడకపోవుటది సరిగద కమ్మగా మాటైన పలుకవు ॥
॥ పసిదూడలట్టులే ॥

**04.** చరణం : కనులారా ప్రియ సఖుల గాంచి వారితో చేరి ।
వనజాక్షు తిరునామ మనుసంధించుటమాని ।
ఘనతర సంపత్తు కల్గిన కాంతా ఇటు లే ప్రయోజనము ।
మదిగోరి నిదురించెద సకియ తెల్పుమ సంతసింప ॥
॥ పసిదూడలట్టులే ॥

\- \- \-